# నీ స్వధర్మమేమిటో కనుక్కో!

ఆధ్యాత్మిక వ్యాస సంకలనం

నీలంరాజు లక్ష్మీప్రసాద్



కూర్పరి : పిడూరి రాజశేఖర్

## విషయసూచిక


1. ‘అమ్మ బ్యాంక్ అకౌంట్’ ... ... ... 001
2. బలవంతపు బ్రహ్మచర్యం ... ... ... 005
3. కార్యకారణ సంబంధం ... ... ... 009
4. అష్టావక్రుని పఠనా ప్రభావం ... ... ... 013
5. స్త్రీ పురుష మూలసూత్రం ఒకటే! ... ... ... 016
6. పేదల మనిషి ... ... ... 021
7. ఒకరి కోసం మరొకరు ... ... ... 024
8. ఆపరేషన్ ముల్లా ... ... ... 027
9. నీ స్వధర్మమేమిటో కనుక్కో! ... ... ... 029
10. సరిపుత్ర, శ్రావణ్ రాకుమారులు ... ... 031
11. సహజంగా పుట్టిపోతుంది ... ... ... 034
12. వేదన ఓ దీవెన ... ... ... 037
13. ముల్లా సలహాలు ... ... ... 043
14. మనిషిమీద నమ్మకం-దైవంపై విశ్వాసం ... ... 046
15. మన దేహ ధర్మం ... ... ... 049
16. ధనప్రాధాన్యం ... ... ... 052
17. నిశ్శబ్ద జ్ఞానం ... ... ... 055
18. అనుభవాలు-జ్ఞాపకాలు ... ... ... 058
19. కారులో మనిషి ... ... ... 062
20. విభిన్న సిద్ధాంతాలు ... ... ... 066
21. బాంధవ్యం ... ... ... 069
22. జ్ఞాని ఈనో తరిమివేత ... ... ... 072
23. గురు కర్తవ్యం ... ... ... 075
24. స్వేచ్ఛా ప్రణయం ... ... ... 078
25. స్త్రీల సామర్థ్యం ... ... ... 087
26. సమదర్శనం ... ... ... 090
27. ప్రాణత్యాగం-మనోత్యాగం ... ... ... 093
28. శుభస్యశీఘ్రం ... ... ... 096

| | | | | |
|---|---|---|---|---|
| 29. మన్ను, బంగారం | … | … | … | 099 |
| 30. శూన్యం, ధ్యానం, వేదం | … | … | … | 102 |
| 31. ప్రేమతోనే శాంతి | … | … | … | 105 |
| 32. గతం నిజంగా గొప్పదేనా? | … | … | … | 108 |
| 33. ఆత్మసుఖం | … | … | … | 111 |
| 34. తీరాలు దాటిన భారతీయవెలుగు | | … | … | 114 |
| 35. మతాలు,ఇజాలులేని లోకం | … | … | … | 117 |
| 36. పొగడ్తలు..ప్రశంసలు.. | … | … | … | 125 |
| 37.ఏది పవిత్రం? | … | … | … | 128 |
| 38. హృదయమెరిగిన ధర్మం | … | … | … | 131 |
| 39. దేవుడిని నిర్లక్ష్యం చేస్తే... | … | … | … | 134 |
| 40. ధర్మంలో మెళకువలు | … | … | … | 138 |
| 41. సత్య, శోధకులు | … | … | … | 141 |
| 42. ప్రయాణం ఒక అనుభవం | … | … | … | 144 |
| 43. మన చందరంగమూ ఒక శాస్త్రమే.. | … | … | … | 148 |
| 44. 'నొటేషన్' ప్రయోజనం | … | … | … | 152 |
| 45. వెళ్ళిపోయిన నవ్వుల రథం.. | … | … | … | 155 |
| 46. యోగాగ్ని ప్రజ్వలనం | … | … | … | 159 |
| 47. మనిషి వస్తు వినియోగానికేనా? | | … | … | 164 |
| 48. ప్రేమ, ధ్యానం సహజంగా స్ఫురించాలి | | … | … | 167 |
| 49. పనికిరాని ప్రశ్నలు | … | … | … | 170 |
| 50. అహమే అడ్డుగోడ | … | … | … | 173 |
| 51.బ్రతుకు ఒక మహదవకాశం | … | … | … | 176 |

*నీలంరాజు లక్ష్మీప్రసాద్*

# 1. 'అమ్మ బ్యాంక్ అకౌంట్'

ఐదు దశాబ్దాల క్రిందట కాథరీన్ ఫోర్బ్స్ అనే అమెరికన్ రచయిత్రి రాసిన ఈ కథని ఆ దేశంలో నాటకంగానూ, సినిమాగానూ రూపొందించి, అటు తర్వాత టెలివిజన్ ద్వారా కూడా చూపించారు. ఆ కథకిది స్వేచ్ఛానువాదం.

"ఆ గ్రామంలో మాదొక చిన్న ఇల్లు. అమ్మా, నాన్నా, అన్నయ్యా, నేనూ, చెల్లెళ్లు క్రిస్టీన్, డాగ్మార్ అందరం ఉండేవాళ్ళం. మా నాన్నకి వారానికొకసారి, అంటే శనివారం నాడు వేతనం ఇచ్చేవారు. శనివారం రాత్రి భోజనాలు అయిన తర్వాత డైనింగ్ టేబిల్ తుడిచి, నాన్న తెచ్చిన కవర్‌లోని డబ్బు అంతా దానిమీద పరిచేది మా అమ్మ, పెద్ద వెండి నాణాల్ని ఒక వంకకు చేర్చి, 'ఇది ఇంటి అద్దెకు అనేది. మరికొన్ని నాణాలు ఇంకా చిన్న కుప్పగా చేసి, కిరాణాకొట్టులో జమచేయవలసిందనేది. ఒకటి రెండు నాణాలు తీసి ఇవతల వుంచి, 'వీటితో కాథరీన్ చెప్పులు బాగుచేయించా'లనేది.

"నేనీ నెల ఒక నోట్ పుస్తకం కొనాలని మా టీచర్ చెప్పింది." అని నేనో, మా అన్నయ్యో అనే వాళ్ళం. అమ్మ గంభీరంగా ఒక నికెల్ నాణం తీసి పక్కన పెట్టేది. తరిగిపోతున్న కుప్పని పిల్లల మందరం, ఆదుర్దాగానూ, ఆశ్చర్యంతోనూ చూస్తుండేవాళ్లం. చివరకు నాన్న "అంతా అయినట్లేనా?" అని అడిగేవాడు. అమ్మ 'అవు'నన్నట్లు తలవూపేది. మా అందరి టెన్షన్ కాస్త తగ్గేది. ఇక మేమూ, మా పుస్తకాలు, మా హోమ్‌వర్కూ మొదలయ్యేవి. అమ్మ చిరునవ్వుతో మా వంక చూస్తూ, "ఫరవాలేదు, బ్యాంక్‌కు పోయి డబ్బు తెచ్చే అవసరం తీరిపోయింది" అనేది.

మా అమ్మ బ్యాంక్ అకౌంట్‌ని గురించి తలుచుకున్నప్పుడల్లా మాకెంతో గర్వంగా ఉండేది. మా అందరికీ అది ఎంతో ధైర్యాన్నిచ్చేది; ఊరట కలిగించేది. మా చుట్టూ ఉన్న మరెవరికీ బ్యాంక్ అకౌంట్ ఉండేది కాదు.

మా పక్కనే ఉన్న జెన్‌సెన్ కుటుంబం వాళ్లు ఇంటి అద్దె కట్టలేక పోయినప్పుడు ఎంత అవస్థపడ్డారో మేమెరుగుదుము. యజమాని తన కూలీలచేత, వారి ఇంటిలోని ఫర్నీచర్ అంతా బయటపడేయించాడు. ఇంటి ఇల్లాలు గుడ్లనీరు కుక్కుకొని అలాగే నిలబడిపోయింది. ఆ దృశ్యమంతా చూసేసరికి నాకు భయంతో వొళ్లు వొణికిపోయింది. ఇంటి యజమానికి అద్దె కింద నాణాలు అవతల తీసిపెట్టకపోతే, ఇలా అవుతుందన్న మాట. "ఇలాంటి అవమానం మనకు కూడా జరిగితే" అని మా చెల్లెలి చేయి గట్టిగా పట్టుకున్నాను. మనకైతే బ్యాంక్ అకౌంట్ ఉంది కదా?"

# 4. అష్టావక్రుని పఠనా ప్రభావం

తర్వాతి కాలంలో వివేకానందుడిగా ప్రసిద్ధిగాంచిన నరేంద్ర, రామకృష్ణ పరమహంసతో ప్రథమ సమావేశాల్లో "నాకు రుజువు కావాలి. భగవంతుడనే వాడుంటే, నాకు రుజువు చూపించండి" అన్నాడు.

రామకృష్ణుడు నరేంద్ర ముఖంలోకి జాగ్రత్తగా చూశాడు. కుర్రవాడు బహు చురుకుగా వున్నాడు. ఎంతో అంతర్నిహితమైన శక్తి కనిపించింది. సంభవనీయమైనదెంతో యువకునిలో దాగి వున్నది. రామకృష్ణుడు, నరేంద్రుని లోతుల్లోకి, అతడి, పూర్వజన్మల్లోకి తదేక దృష్టితో చూశాడు. నరేంద్రునిలో ఎంతో నైతిక నిష్ఠ, చిత్తశుద్ధి, నిష్కపటత్వం కనిపించినై రామకృష్ణుకు. కానీ ఈ మహాభాగ్యమంతా నరేంద్రుని తర్కప్రియత్వం అడుగున వుండిపోయింది. దీనినంతా చూచేటప్పటికి రామకృష్ణలో ఓ రకమైన బాధ, ఓ కరుణా భావం పెల్లుబికినై.

"ఈ ఋజువులు చూపించడాలు, ఇలాంటివన్నీ మరచిపో. వాటిని గురించి తర్వాత మాట్లాడుకుందాంలే. అదట్లా వుంచి, నేను కాస్త పెద్దవాణ్ణై పోతున్నాను. పుస్తకం చదవడమంటేనే కొంత ఇబ్బందిగా వుంటోంది. నువ్వింకా చిన్నవాడివి కాబట్టి, అక్కడున్న ఆ పుస్తకం తీసుకొని, నాకు చదివి వినిపించు" అన్నాడు. అది 'అష్టావక్రగీత'.

రామకృష్ణుని మాటలకు నరేంద్రుడు ఏమీ అనుకోలేదు. అతడి కోరిక తీర్చడంలో తప్పేమీ కనిపించలేదు. పుస్తకం తీసి ఓ నాలుగైదు సూత్రాలు చదివాడు. ఈలోగా తన శరీరంలోని కణాలన్నీ కంపించనారంభించినై. నరేంద్రునికి భయం వేసింది.

'ఈ పుస్తకం నేనిక చదవగలిగి లేను' అని రామకృష్ణతో అన్నాడు.

చదవాల్సిందేనని పట్టుబట్టాడు రామకృష్ణుడు. 'పుస్తకం చదవడంలో వున్న దోషమేమిటి? అది నీకేం హాని చేయగలదు? నాకళ్లు బలహీనమైనందువల్ల నిన్ను చదవమని అడిగాడు. చదవగలిగి వుండి కూడా మధ్యలో ఆగుతావెందుకు?" అంటాడు రామకృష్ణుడు.

చదవడం తప్పలేదు నరేంద్రునికి. రామకృష్ణునికి చదివి వినిపిస్తున్న స్థితిలోనే ధ్యానావస్థలోకి జారిపోయాడు. ఈ యువకునిలో రామకృష్ణుడు బోధిసత్వుని లక్షణాలు కనుగొన్నాడు. ఇతడు తర్కాన్ని ఎంతగా ఆశ్రయించినా, ఎలా తిరుగాడినా, చివరకు బుద్ధుడిలాగా జ్ఞానశిఖరాలు అధిరోహించి తీరుతాడని రామకృష్ణకు అర్థమయింది.

# 9. నీ స్వధర్మమేమిటో కనుక్కో!

మిత్రశ్రీ, ఒక హీబ్రూ గురువును ఉదహరిస్తూ ఇలా చెప్పుకొచ్చాడు. "నువ్వీ భూమి మీదికి వచ్చింది నీ ఆత్మకథను చెప్పడానికి, రాయడానికే కాదు. ఆత్మకథలను తీరిగ్గా కూర్చుని రచించినవారు, తమ పుట్టుక, తాము పెరిగిన తీరు, పడిన కష్టాలు, సాధించిన విజయాలు, పొందిన అపజయాలు, ఇతరులు తమపై కక్ష కట్టి చేసిన అపకారం ఇలాంటి వివరాలతో తమ గోడంతా వెళ్లబోసుకుంటారు. అందరికీ కనిపిస్తున్న ఈ బాహ్య జీవిత సంఘటనలు, నీ ఆత్మకథ కాదు. నీ వెలుపలి జీవితం కొందరి ప్రశంసల నందుకోవచ్చు. మరికొందరి అభిశంసనలకు నోచుకోవచ్చు. ఈ బాహ్య జీవితాన్ని నువ్వు వివరించినా వివరించకపోయినా లోకానికి వచ్చేదీ లేదు, పోయేదీ లేదు.

ఈ లోకంలోకి వచ్చిన తర్వాత నీ స్వధర్మమేమిటో కనుగొంటే, నీ ఆత్మకథ ప్రారంభమవుతుంది. ముందు ఈ విషయం ఆలోచించు. నేను ఏ పనిని వీలైనంత బాగా చేయగలిగి వున్నాను? రెండు:- ఏది చేస్తే నాకు ఆనందంగా వుంటుంది? మూడు:- ప్రపంచానికి ఏది అత్యంత అవసరం? ఒక్కొక్క ప్రశ్న ఎదురుగా ఐదైదు పనులు విభజించు. అటుపైన ఆ ఐదింట్లో వేటి వేటికి ఎక్కువ మార్కులిస్తావో, తక్కువిస్తావో నిర్ణయించు, ఆ మూడు జాబితాల్లో ఏ మూడు ప్రశ్నలకైతే నువు ఎక్కువ మార్కులిచ్చి వుంటావో, వాటిని పరిశీలనగా చూడు.

నువ్వు అమితంగా చేయగలిగిందీ, చేస్తే అమిత ఆనందమిచ్చేదీ, ప్రపంచానికి అత్యవసరమైనదీ ఒకటే అయితే, చిక్కే లేదు. నీ స్వధర్మం ఏమిటో తేలిపోయింది. ప్రపంచానికి చాలా అవసరమైనది అంచు నువ్వు కొంత సామర్థ్యంతో చేయగలిగి వుండి, చేసేటపుడు కొంత ఆనందదాయకమనిపిస్తే, అప్పుడు నీ సామర్థ్యం, నీ ఆనందం కన్నా, లోకానికి అత్యవసరమైనది ఎన్నుకోవాలా అనేది నీ ఎంపికపై ఆధారపడి వుంటుంది. ఇందుకు భిన్నంగా నీకు అత్యంత సుఖమిచ్చేదైవుండి లోకానికి చాలా కొద్దిపాటి అవసరమున్నదైతే, లోకం సంగతి ఎలా వున్నా, నీ సుఖమే నీకు ముఖ్యమని తోస్తే నీ నిర్ణయం మరోలా వుంటుంది.

ఈ జాబితాలోని 'అవసరం' అనే పదాన్ని కూడా నీవు సరిగా నిర్వచించు కోవాలి. అది నీ వ్యక్తిగతమైన అవసరమా, కుటుంబ అవసరమా, లేక నీ సమాజ అవసరమా గ్రహించాలి. అవసరం అనే దానిని నిర్వచించేటప్పుడు ఈ మూడు కోణాల నుండి పరిశీలించి, సమన్వయించుకోవాల్సి వుంటుంది.

ఇక ఇప్పుడీ విషయం అర్థం చేసుకో. ప్రతి మనిషీ గ్రహించవలసింది

# 12. వేదన ఓ దీవెన

"నొప్పి, వ్యథ, దుఃఖం, ఆవేదనలను అర్థం చేసుకుని వదిలేస్తే పోతవని పూర్తిగా తెలిసి కూడా, వాటిని వదిలించుకోవడం ఇంత కష్టంగా ఎందుకున్నదండీ?" అని అడిగాడు శ్రీ రజనీష్‌ను, ఒక అనుచరుడు.

అందుకు సమాధానంగా శ్రీ రజనీష్ "ఈ బాధ, శోకం, మొదనలైనవన్నీ నీ జీవితం పొడుగూతా నీ సహచరులే కాబట్టే వాటిని వదులుకోవడం ఇంత కష్టమై పోయింది. వారు తప్పితే నీకీ లోకంలో మరెవ్వరూ మిత్రులు లేరు. కేవలం ఒంటరితనం అనుభవించడం కన్నా ఈ నొప్పి, వేదన, దుఃఖంలో వుండడమే నీకు సుళువుగా వున్నది. నొప్పికైతే క్షణంలో నొప్పిని నివారించే మాత్రలున్నై. మాదక ద్రవ్యాల సేవతో దుఃఖాన్ని దూరంగా నెట్టవచ్చు. ఇక మీ ఆవేదనను మరచి పోవడానికంటారా, ఎన్ని రకాల మౌఢ్యాలున్నాయో చెప్పలేము. కానీ మీ ఒంటరి తనం నుంచి తప్పించుకోవడానికి ఏ పెయిన్ కిల్లరూ, ఏ మత్తుపదార్థం, ఏ మూర్ఛమూ పనిచేయదు.

ఈ ఒంటరితనమూ, ఏకాకినై పోయాననే భావమూ ఎంత లోతుగా ఉంటుందంటే ఈ పైపై ప్రక్రియలేవీ దానిమీద పనిచేయవు. దానిని ముట్టుకోగలిగి కూడా లేవు. అందువల్లనే నీ జీవితంలోని ఈ కొద్దిమంది మిత్రుల్ని వదులుకో గలిగి లేవు. ఇదే నీ కుటుంబం, ఇదే నీ ప్రపంచం.

మిగతావారి పరిస్థితి కూడా ఇదే. బాధకీ, దుఃఖానికీ అలవాటు పడిపోయి ఉంటారు. అవి లేనిదే బ్రతకలేరు. వాటిని పోగొట్టుకోవడానికి వారు సంసిద్ధంగా లేరు. వీటిని ఎలా పోగొట్టుకోవాలండీ అని అడుగుతుంటారు గానీ ఆ అడగడం కూడా మెదడు యొక్క యుక్తే. ఎలా పోగొట్టుకోవాలని వారినీ వీరినీ అడుగుతుండడంతో కాలం వెళ్ళబుచ్చుతుంటారు.

వీటిని నిజంగా పోగొట్టుకోవాలని ఎప్పుడైనా శ్రద్ధాన్వితుడవై అడిగావా చెప్పు. ఇన్నేళ్ళుగా భుజాలమీదా, వీపు మీదా వేసుకుని తిరిగిన వీటిని, నీ జీవితంలోని అన్ని దశల్లోనూ నీతో బాటు కలిసి కాపురం చేసిన వీటిని, నిన్నంటి పెట్టుకున్న మిత్రుల్ని సహచరుల్ని వదిలి నీవు ఒంటరిగా బ్రతకగలవా? అందరూ నిన్ను వదిలి వెళ్తూ వున్న సమయంలో అవి నీ చెంతనే వున్నై. నిన్ను నీ నీడలాగా వెన్నంటి వుంటూ వచ్చినై. ఒక విధంగా చూస్తే అవే నిన్ను ఓదారుస్తూ వచ్చినవనుకోవాలి. ఇవే నీకు సాంత్వనగా వుంటూ వచ్చాయి అని అన్నప్పుడు నీకు 'షాకింగ్' గా వుండవచ్చు. అందులో అర్థం చాలా వుంది, చెప్తాను విను.

# 16. ధనప్రాధాన్యం

ఉత్కళరావు ఉపన్యాసం ఊపు అందుకున్నది. ధనం మీద ప్రేమ సమస్త పాపాలకు మూలమని అంటారు. అయితే ధనావసరం కూడా అలాంటిదేనని గుర్తించాలి.'డబ్బు జబ్బు' అని ఎవరినైనా నిందిస్తే, ఆ నిందించే వాడికి ఆ వస్తువుపై అమితమైన ప్రీతి అని అర్థం చేసుకోవచ్చు. డబ్బుని గౌరవించని వారివద్ద, అది నిల్వ వుండదని తెల్చుకోవచ్చు.

'డబ్బు లేని వాడు రెక్కలు లేని పక్షి' అని పద్దెనిమిదవ శతాబ్దపు పాశ్చాత్య రచయిత థామస్ పుల్లర్ ఏనాడో చెప్పాడు. స్వానుభవంతో గ్రహించినందువల్లనే 'పర్సుగనక తేలికగా వుంటే, హృదయం బరువుగా వుంటుంది' అన్నాడు మరో పాశ్చాత్య రచయిత జాన్‌బోరే. ఈ వాస్తవాన్నే మరో విధంగా వక్కాణిస్తూ 'పర్సు బరువుగా వుంటే, హృదయం తేలికగా వుంటుంది' అంటాడు. 'డబ్బు విలువ తెలియక పోతే, ఎవరినైనా అప్పు అడిగి చూడు' అంటూ ఆగాడు ఉత్కళరావు.

కాస్త ఘాటుగా కనిపించినప్పటికీ మార్క్‌ట్వైన్ అన్నమాటలు నేటి కాలానికి చక్కగా వర్తిస్తాయి. "డబ్బు సంపాదించు, వేగంగా సంపాదించు. పుష్కలంగా సంపాదించు, అసాధారణమైన అధిక మొత్తాల్లో సంపాదించు, న్యాయంగా సంపాదించేయ్. అన్యాయంగా తప్పితే సంపాదించలేననుకుంటే, సరే అలాగే అవస్థపడు."

'డబ్బే సమస్తమూ అని అనుకోరాదు' అనే వాళ్లుంటారు, వారందరూ 'వున్న' వాళ్లే అయివుంటారు. ఆ మాట తరచూ 'లేని' వారితో అంటూంటారు. ఓ కొంటెవాడు 'డబ్బే సమస్తమని అనుకోనక్కరలేదు. అయితే అది తగినంత ఉన్నప్పుడే సుమా' అన్నాడు. 'డబ్బుకన్నా ముఖ్యమైనవి వున్నాయి. కాదనడానికి లేదు– కానీ, వచ్చిన చిక్కల్లా అవన్నీ డబ్బు పెట్టే కొనాలి' అన్నాడు మరో కొంటె.

డబ్బుకు మన జీవితాల్లో ఇంత ప్రాధాన్యమున్నది. డబ్బు ఏమైనా చేయగలుగుతుంది అని నమ్మేవారు, డబ్బు కోసం ఏమైనా చేస్తారని కూడా మనం గ్రహించవచ్చు. అలాంటి వాళ్లు సాధారణంగా డబ్బు వున్న వాళ్లని పూసుకు తిరుగుతుంటారు. అలా పూసుకుంటూ వుంటే కొంత కాలానికి ఏదో ఇంత అంటుకోక పోతుందా అని ఆశిస్తుంటారు.

'భాగ్యవంతుల కన్నా డబ్బును గురించి అధికంగా ఆలోచించే వర్గం మరొకటున్నది, అదే పేదవర్గం, బీదవాళ్లు మరి దేనిని గురించి ఆలోచిస్తారు?' అంటాడు ప్రఖ్యాత రచయిత ఆస్కార్ వైల్డ్. తాను రాసిన 'పిక్చర్ ఆఫ్ డోరియన్ గ్రే'

# 19. కారులో మనిషి

శృంగేరీ శంకరాచార్యుల వారు ఆయన ప్రోగ్రాం ప్రకారం అక్టోబర్ ఇరవై తొమ్మిదిన కాంగ్రా జిల్లాకు వస్తున్నారని అక్కడ జిల్లా అధికారులకు తెలియవచ్చింది. అయితే స్వామివారు, ఇరవై ఆరవతేదీనే వస్తున్నారని గురుదాస్‌పూర్ నుండి మరో వర్తమానం వచ్చింది. అధికారులు సమధికోత్సాహంతో స్వామికి స్వాగతం పలికేందుకు పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ సరిహద్దు గ్రామానికి చేరుకున్నారు. పూర్తి భద్రతా ఏర్పాట్లతో వచ్చిన స్వామిని చాముండీదేవి ఆలయానికి తీసుకువచ్చారు. కానీ ఎంతో అట్టహాసంగా డెబ్బైమంది శిష్యులతో రావలసిన శ్రీ శంకరాచార్య కేవలం నాలుగు వాహనాలలోని మనుషులతోనే వచ్చారేమా అని పోలీసు అధికారులకు సందేహం వచ్చింది. ఆరాతీశారు. వచ్చినాయన 'శృంగేరి' కారనీ, జ్యోతిర్మఠానికి చెందిన దివ్యానంద తీర్థా అని తెలిసింది. తమ తప్పు తెలుసుకుని పోలీసులు కిమిన్నాస్తిగా వూరుకున్నారు. వారు తలచుకుంటే 'ఈయనే ఆయన' అని సాక్ష్యం చెప్పించి మనల్ని దబాయించి, నోళ్లు మూయించగలరనుకోండి. కానీ ఈ సందర్భంలో అలా చేయలేదు.

ఈ వార్త చూచినప్పుడే రాజాజీ చెప్పిన ఓ ఉదంతం జ్ఞాపకం వచ్చింది. ఆయన భారతదేశ గవర్నర్ జనరల్‌గా పని చేస్తున్నప్పుడు ఏర్పాటు గావించిన ఒక డిన్నర్ అనంతరం రాజాజీ పక్కనే కూచున్న ఒకామె అంతకు ముందు రోజు ఆయన 'ఇండియా గేటు' దారిగుండా వాహనంలో వెళ్తున్నట్లు చూశాను అన్నది.

"అయి ఉండవచ్చు. నేను సాయంత్రం బయటకు వెళ్ళే వేళల్లో నా కారు ఎటు వెళ్లాలనేది మా వాళ్లు నిర్ణయిస్తారు. ఆ పెద్ద కారులో నేనెక్కడో ఒక మూల ఒదిగి కూచుంటాను కాబట్టి. నాకు బయట ఏదీ కనిపించదు. నేను నిజంగానే కారులో ఉన్నట్లు మీకు ఖాయమేనా?" అని అడిగాడు.

"మీరు కాక మరెవరుంటారండీ? ముందు వెళ్తున్న మీ మోటార్ సైకిల్ వాహకులూ, మీ కారు వెనకాల పోలీసుకారూ, ఇవన్నీ కనిపిస్తూనే ఉంటే?" అన్నది ఆమె.

"కాని గవర్నర్ జనరల్ వాడే ఆ వాహనాలన్నీ చూచారనుకోండి. ఆయినప్పటికీ అందులో గవర్నర్ జనరల్ ఉండకపోవచ్చు కదా?" అన్నాడు రాజాజీ.

"అదెలాగండీ?" అంటూ ఆశ్చర్యపడింది ఆ వనిత. అప్పుడు రాజాజీ ఇలా వివరించాడు. "చరిత్రలో మొదట్నించీ పదవి నలంకరించిన వ్యక్తి కన్నా ఆ పదవి, దానికి సంబంధించిన అధికార హోదాయే ప్రధానంగా పరిగణింపబడుతూ

# 21. బాంధవ్యం

"బంధువర్గం కన్నా మిత్రులే నయం. స్వానుభవం మీద కనుక్కున్నా సుమండీ" అంటుంటారు కొందరు. వీరి బంధువులు కూడా, కొంత జీవితానుభవం గడించిన తర్వాత ఇదే విషయాన్ని గ్రహించి ఉంటారని వీరెరుగక పోవచ్చు. నిజానికి ఇందులో పెద్దగా ఆశ్చర్యపడవలసింది ఏమీ లేదు. బంధుత్వాలలో వచ్చే చిక్కేమిటంటే, ఇరు పక్షాల్లో ఒకరు తప్పనిసరిగా ఎక్కువ ఆశిస్తారు. ఈ ఆశించడం ఏ విషయంలోనైనా కావచ్చు. అవతలి వాడి వద్ద ధనముంటే అది తమ వ్యాపారంలోనో, గృహ నిర్మాణంలోనో పెట్టుబడిగా వాడుకోవాలని చూస్తారు. బంధువు ధనికుడై అతడికో కొడుకో, కూతురో వుంటే, తమతో వియ్యమందాలని ఆశిస్తారు. అవతలివాడు అధికారంలో వుంటే, ఆ అధికారాన్ని వినియోగించి తమకేదైనా మేలు చేయాలంటారు. ఇలా ఎంతైనా చెప్పుకోవచ్చు. ఆశించడానికి అడ్డేమున్నది? ఏదైనా ఆశించవచ్చు.

కొందరు ఒక చిన్న సహాయం చేసి, అవతలి వారి నుండి పదింతలు ఆశిస్తారు. తాము అవతలి వారికి ఎక్కువ చేశామంటే, అవతలి మనిషి తానే వీరికి ఎంతో చేశానని వాదిస్తుంటాడు. భార్య పుట్టింటి వారిని ఎంతగానో బాధించిన వారిని చూశాను. అందుకు భిన్నంగా ఇంటి అల్లుణ్ణే పలు రకాల మానసిక హింసకు గురి చేసిన వారినీ చూశాను. అలాగే తండ్రుల్ని వేధించిన కొడుకులు కనిపిస్తుంటారు. కొడుకుల తలల మీద అనేక రకాల అప్పులు రుద్ది బాధ్యతా రహితంగా తిరిగిన తండ్రుల్నీ ఎరుగుదుము.

ఈ రక్త సంబంధాల్లో కనిపించేది ఒక్కటే. ఎవరిలో స్వార్థం, కాఠిన్యం ఎక్కువ పాళ్లలో వుంటుందో, వారు, ఇలాంటి లక్షణాలు తక్కువగా వుండి సహజంగా కొంత సున్నితమైన స్వభావం గల వారిపై ధాష్టీకం చేస్తుంటారు. ఈ మెతక వారి పాత్ర ఇలానే ఉండాలని, పెత్తనం చలాయించేవారు తమకు తామే ఒక నిర్ణయం చేసుకొని దానిని అమలు జరపుతుంటారు. ఈ మెతక వాడు ఈ అవస్థనంతా పడీపడీ, ఎప్పుడో ఇక ఓర్చుకోలేక ఈ 'పద్ధతి'ని అడ్డుకునే సరికి, ఇన్నాళ్ళూ ఇలాంటి సంబంధానికి అలవాటు పడ్డ ఆ మనిషి ఉవ్వెత్తున లేచి, ఈతణ్ణి నిందించనారంభిస్తాడు. ఇన్నాళ్ళూ తన గుప్పెట్లో వుండి తిరగబడచూస్తున్న ఈ ప్రాణిని, అందరి బంధువుల మధ్యకు వెళ్లి, దుష్ప్రచారానికి గురి చేస్తాడు. చివరకు భార్యాభర్తల మధ్య సంబంధాలు కూడా ఇలానే పరిణమిస్తూంటాయి. చెప్పినదల్లా చేసి అవతలివారి మన్నన, మెప్పు పొందుతూ ప్రవర్తిస్తుంటే, ఎప్పటికోప్పటికీ తన త్యాగబుద్ధినీ సేవా నిరతినీ గుర్తించి తమను ఆదరిస్తారని పొరబడ్డ ఆలూమగలూ రెండుపక్షాల వారినీ చూశాను. ఇలాంటి

# 26. సమదర్శనం

మరే దేశంలోలేని, మన దేశంలో మాత్రమే కానవచ్చే విచిత్రమేమంటే, ఒక వంక స్త్రీని ఆరాధ్యమూర్తిగా వర్ణించి, ఆ స్త్రీని కన్యగా భార్యగా తల్లిగా సర్వకాల సర్వావస్థలయందూ రక్షించవలసిన కర్తవ్యం పురుషుడికి బోధించడం, మరోవంక కట్నం కోసమని చిత్రహింసలు పెట్టి, చివరకు తగలెట్టడం, ఈ భయంకర క్రౌర్యంలో మగవాడి కుటుంబంలోని స్త్రీలే ప్రధాన పాత్ర వహించడం. నిజానికి స్త్రీని పూజించనూ అక్కరలేదు, తమ కోర్కె తీర్చడానికే ఉన్న వస్తువుగానూ పరిగణించ నక్కరలేదు; ఆవిడ మానాన ఆవిణ్ణి బ్రతకనిచ్చి సాటి మనిషిగా చూస్తే చాలు.

★ ★ ★

భారత దేశంలో కనిపించే ఈ విరుద్ధ ధోరణులను గురించి అరవిందాశ్రమ మాతృశ్రీ ఇలా అంటారు. "భారతదేశంలో, ఈ లోకాన్ని సృష్టించిన 'జగజ్జనని'ని ఆరాధించడం ఉన్నది కానీ, 'జగత్పిత'ను ఆరాధించడం అనేది లేదు కదా? దైవాన్ని తండ్రిగా భావించడం క్రైస్తవ మతంలోనూ తదితర మతాల్లో ఉన్నది కానీ, ఈ దేశంలో మాత్రం ఆ భావన లేదు. దుష్టులను శిక్షించే కాళి, దుర్గ మొదలైన స్త్రీ మూర్తులు ఈ దేశంలో ఉన్నట్లు మరేదేశంలోనూ కనపడవు కదా? వరాలను గ్రహించే మాత, దేవుళ్ళకు తల్లి, ఇక్కడ ఆరాధించబడినట్లుగా మరెక్కడా పూజించ బడడం లేదు.

స్త్రీ మూర్తిని 'మాయ' అనీ, 'ప్రకృతి' అనీ, 'నరకద్వార'మనీ, దైవానికి మనిషిని దూరం చేసే వ్యక్తి అంటూ ఖండించడం, ఈ దేశంలో జరిగినట్లు మరెక్కడా జరగడం లేదు కదా?

భారత జాతీయ జీవనమంతా ఈ వైరుధ్యంతోనే నిండి ఉన్నది. మెదడూ మనసూ ఈ విరుద్ధ భావంతోనే పనిచేస్తూ ఉంటాయి. అనేక ఆలయాలలో స్త్రీ మూర్తులను పూజిస్తూనే ఉంటారు. దుర్గామాత ఆరాధన ద్వారానే తమ దేశవిముక్తిని (ఈ వాక్యాలు రాసే కాలానికి భారత స్వాతంత్ర్య సంగ్రామం సాగుతూనే ఉన్నది) సాధిస్తామనీ, ఆమెయే తమకు మోక్షప్రదాయని అని విశ్వసిస్తూనే ఉన్నారు. అయినప్పటికీ భగవచ్ఛక్తి పురుషావతారం ధరిస్తుంది కానీ స్త్రీ అవతారంగా దిగివచ్చే అవకాశం ఎంతమాత్రం లేదని, అలా జరిగే పక్షంలో ఏ హిందువూ ఆ అవతారమూర్తిని పరిగణించడనీ ఒక భారతీయుడు చెప్పాడు! అదృష్టవశాత్తూ దైవం ఈ సంకుచిత భావానికి కట్టుబడే అవకాశం లేదు కాబట్టి సరిపోయింది. దైవం అవతరించదలుచుకుంటే, పురుషులు తనని గుర్తిస్తారో లేదో అనేది దైవానికి పట్టదు

# 30. శూన్యం, ధ్యానం, వేదం

నాగార్జునుడు శూన్యవాదాన్ని ప్రతిపాదించాడని అందరూ ఎరుగుదురు. నాగార్జునుడికి ముందూ ఆ తర్వాత కూడా, ఇదంతా శూన్యమని స్వయంగా కనుగొన్నవారు ఉండనే ఉన్నారు. ఇంతకీ శూన్యమంటే ఏమిటి, మన స్పర్శకు ఇన్ని పదార్థాలు తగులుతూనే ఉంటే, ఇదంతా శూన్యమంటే ఎలా కుదురుతుంది చెప్మా అని మెదడును బాధించడం ఇష్టం లేక, ఈ విషయాన్ని అవతలికి నెట్టేసేవారు ఉన్నారు.

"ప్రకృతిలో భౌతిక పదార్థమూ, శక్తీ ఈ రెంటినీ ఇవతల ఉంచి జాగ్రత్తగా పరిశీలిస్తే ప్రకృతిలో కనిపించేది శూన్యమే" నంటాడు దీపక్ చోప్రా. అత్యంత సూక్ష్మమైన అణువులో ఉండేది కూడా ఈ శూన్యమే. నక్షత్రమండలాల మధ్య ఎంత శూన్యమైతే ఉన్నదో, అణువులో ఉండే శూన్యం కూడా అదే పాళ్లలో ఉన్నది. ఈ అణువులతోనే మన శరీరం కూడా నిర్మింపబడి ఉన్నది కాబట్టి, మనలో మిగతా అన్ని ముడిపదార్థాలకన్నా అత్యధిక పాళ్లలో నున్నది ఈ శూన్యమే" అంటాడు చోప్రా.

మరి మన శరీరంలో ఇంతగా వ్యాపించి ఉన్న ఈ శూన్యంలో ఏమి ఉండే అవకాశముందో మనకు సరిగా తెలియదు. ఉన్నదంతా ఈ శూన్యంలోనే ఉన్నదన్న ద్రష్టలున్నారు. వారు ఏమి చూచి ఈ మాట అంటున్నారో మనం కనుక్కోవడానికి ప్రయత్నించడం లేదు. కొందరైనా ఈ ప్రయత్నానికి పూనుకోకపోతే, భారతీయులు తాము రుషి సంతతి వారమని గర్వించవచ్చు. కానీ, ఇపుడు మరో రుషి జన్మిస్తాడేమోననే ఆశ మాత్రం అడియాసే అవుతుంది.

మనిషీ, ప్రపంచమూ, ఈ రెంటి భాగస్వామ్యం (Participation) తోనే, జీవితమనేది నిర్మింపబడుతున్నదని చోప్రా ఉవాచ. ఒక యువతి వ్యాధికి చికిత్స చేస్తూ ఆవిడతో ఇలా అంటాడు చోప్రా.

"నీ వంతు నువు కొంతపాలు పంచుకుంటున్నందువల్లే, నువ్వూ ఈ ప్రపంచమూ కలిసి జీవితాన్ని నిర్మించగలుగుతున్నారు అని పలికారు మన ప్రాచీన రుషులు. ఈ ప్రపంచంలో దేనితోనైనా నువు కలిసి జీవించినప్పుడే ఒకటి మంచిదనీ, మరొకటి మంచిది కాదనీ, ఒకటి కఠినమనీ వేరొకటి మృదువనీ, ఒకటి దుఃఖ కారకమనీ మరొకటి సుఖదాయకమనీ అనుకుంటావు. వాటితో సంబంధం పెట్టుకొని జీవించకపోతే దుఃఖమూ లేదు, సుఖమూ లేదు, కఠినమూ లేదు, మెత్తనా లేదు. నువు ఉంటేనే ఈ అనుభూతి అంతా, నువు లేకపోతే ఏమీ లేదు. ఈ ప్రపంచానికి రూపు, రంగు, రుచి ఇస్తున్నదానివి నువే. నువు తల్చుకుంటే దీని రూపాన్ని ఎన్ని

# 34. తీరాలు దాటిన భారతీయ వెలుగు

క్రైస్తవమతం ప్రారంభం అవకముందే శతాబ్దాల క్రితం ఈజియన్ సముద్రంలోని 'సామొత్‌రేస్' అనే ఒక ద్వీపంలో అనేక మంది మర్మయోగులు జీవించే వారు. వీరు మనిషిని గురించి అనేక రకాలుగా విచారణ సలుపుతుండేవారు. మనిషికీ అతడి శరీరానికీ వున్న సంబంధమెలాంటిది; అతడి దృష్టి ఏమై వుండాలి అనే విషయాలను జిజ్ఞాసాపూర్వకంగా పరిశోధిస్తుండేవారు. హఠాత్తుగా జరిగిన కొన్ని పరిణామాల కారణంగా ఈ ఆధ్యాత్మిక పరిశోధన, జిజ్ఞాసను పాలకులు బలహీనపరచినందువల్ల ఈ నిగూఢ రహస్యాలు నేర్పే గురుకులాలన్నీ అక్కడ అదృశ్యమై పోయి ఆచార్యవర్యులంతా అనేక ప్రాంతాలకు తరలివెళ్ళి పోయారు.

యూదులబైబిల్ గ్రంథమే సర్వప్రామాణికమంటూ రోమన్‌చర్చ్ ప్రకటించింది. అయినప్పటికీ అలెగ్జాండ్రియా, ఎఫిసిన్ నగరాలు తమ జ్ఞాన కేంద్రాల్లో (Gnostic Schools) వందలాది విద్యార్థులను తయారు చేసినై; వారి దృక్పథం క్రైస్తవానికి పూర్తిగా భిన్నంగా వుండేది.

క్రీస్తు అనంతరం 193 ఎ.డి.లో అమ్మోనియాస్ సక్కాస్ అనే ఆధ్యాత్మిక ఆచార్యుడు రంగంలోకి ప్రవేశించి ఎంతో కాలంగా ప్రకృతి దేవతల నారాధించే వారికిన్నీ, నూతనంగా ఆవిర్భవించిన క్రిస్టియన్ మతానుయాయులకు వుండే భేదాలను ఎక్కువ చేసుకోవద్దని బోధించనారంభించాడు.

అమ్మోనియాస్ అలెగ్జాండ్రియాలోని ఒక పేద కుటుంబంలో, రెండవ శతాబ్దపు మధ్యకాలంలో జన్మించాడు. తన కుటుంబాన్ని పోషించడానికి గాను అలెగ్జాండ్రియా నగర ఓడరేవులో పోర్టర్‌గా పనిచేస్తుండేవాడు. ఆ వృత్తిలో అలా కొనసాగుతూ వుండగా, అనేక దేశాల నుండి వచ్చే నావల్లోని ప్రయాణీకుల్ని తారసిల్లాడు. పలుభాషలు, పలు సంస్కృతులు, పలుమతాలను గురించిన విషయాలు తెలుసుకోవడం, అక్కడ ప్రారంభమయ్యింది. బహుశా ఏ హిందూమతానికి చెందిన ప్రయాణీకుడో అతడికి తటస్థపడినందువల్ల ప్రాచ్యదేశ వేదాంతాల గురించి తెలుసుకొని వుంటాడు.

అమ్మోనియాస్ తల్లిదండ్రులు క్రైస్తవమతస్థులు అయినందువల్ల పిల్లవాణ్ణి స్థానిక క్రిస్టియన్ బడిలో వేశారు. కానీ బాలుడి తలలో అనేక ఆలోచనలు మెదులుతూ వుండేవి. భారతదేశంలోని శ్రీకృష్ణుని జన్మవృత్తాంతానికీ, క్రీస్తుజన్మవృత్తాంతానికీ కొన్ని పోలికలున్నట్లు తోచింది. దుష్టుడైన ఒక రాజు కృష్ణుణ్ణి హింసించాలని, సంహరించాలనీ ప్రయత్నించిన తీరు, చివరకు శ్రీకృష్ణుడు కూడా తనను కించపరిచే

# 37. ఏది పవిత్రం?

క్రీస్తు శిలువకు చెందినది అంటూ ప్రపంచవ్యాప్తంగా ఎందరో చర్చి ఫాదరీలు తమ వద్ద నుండే ఓ చిన్న తుంపును తమ అనుచరులకు చూపిస్తుంటారు. ఆ తుంపులన్నీ కలిపి ఒకచోట ఉంచితే మనిషి పొడవు కన్నా వందరెట్లు, వేయిరెట్లు, పొడవు ఉన్న శిలువ తయారవుతుందని, చిన్నప్పుడు మా మద్రాస్ క్రిస్టియన్ కాలేజ్ స్కూలులో హిస్టరీ పాఠం చెప్పే జాన్ అనే టీచర్ నవ్వుతూ అంటుండేవాడు. తమ మత గురువులను గురించి హైందవులు నవ్వుతూ మాట్లాడగలిగినట్లే, క్రిస్టియన్లు కూడా తమ తమ గురువులను గురించి కాస్త హాస్యంగా మాట్లాడగలరు. మానవ సహజమైన పొరపాట్లు, బలహీనతలు అందరి మతాచార్యులకు ఉన్నట్లే తమ వర్గం వారికి కూడా ఉన్నప్పటికీ, కొన్ని మతాలవారు మాత్రం తమ మతాచార్యులను వేలెత్తి చూపరు. ఏ మాత్రం ఆక్షేపించరు. ప్రార్థనా స్థలాలను రాజకీయ ప్రచారం కోసం వినియోగించుకోవచ్చునో కూడదో సరిగా తెల్పరు. ఆ కట్టడాల్లో ఆయుధాలు పేర్చి పెట్టడం ధర్మమో, అధర్మమో చర్చించరు. ఆ గోడల వెనుక తీవ్రవాదులు, చిటికె వేసేలోగా తుపాకీ పేల్చేవారు, తలదాచుకోవచ్చునా అనే విషయమై విమర్శ కనిపించదు.

'అది పవిత్రం, ఇది పవిత్రం' అనడం మాత్రం కనిపిస్తుంటుంది. ఒకరు కేశం పవిత్రమంటే, మరొకరు దంతం పవిత్రమంటారు. ఒకరు గ్రంథం పవిత్రమంటే మరొకరు శ్లోకం పవిత్రమంటారు. ఒక జెన్ (ZEN) బౌద్ధులు మాత్రమే ఇహంలో పవిత్రమైన వస్తువంటూ ఏమీ లేదు. అన్నీ మనిషి ఆలోచనతోనూ, చేతితోనూ నిర్మించినవేనని ఉన్నమాట చెప్తుంటారు. ఆ కారణం చేత వారు మానవుడి చర్మ చక్షువుకు కనిపించేవేవీ పవిత్రంగా భావించరు. చెక్కతో చేసిన బుద్ధ విగ్రహాన్ని తగలెట్టడానికి ఒక జెన్ గురువు వెనకాడలేదని ఒక కథ అయితే, 'నీ సాధన మార్గంలో బుద్ధుడెదురైతే (సమాధి అవస్థలో) మెడ నరికెయ్' అనిన జెన్ సాధకుడిది మరోకథ. ఈ కథల అర్థం, వారందరికీ గౌతమబుద్ధుడి మహోన్నత స్థితి తెలియదని కాదు. వారి ఉద్దేశమల్లా, "బుద్ధుడెంత ఉన్నతుడైతే మాత్రం నీకేమి ప్రయోజనం? నువు ధ్యానం నేర్చుకో. శూన్యాన్ని అర్థం చేసుకో, పవిత్రమైన దానిని కనుక్కో, ఆ విధంగా నీ బతుకు పావనం అయ్యేట్లు చూసుకో"మని చెప్పడమే. అప్పుడు పవిత్రత అనేది చెక్కముక్కలలోనే కాదు, రాతి విగ్రహాలలోనే కాదు, ధర్మరాజు మహాప్రస్థానమప్పుడు కొండ మీదికి అతడితో బాటు చివరంటా నడిచిన శునకంలో కూడా కనిపిస్తుంది. మనసులో పవిత్ర భావం నెలకొంటే, కనిపించే సమస్తమూ పవిత్రమే.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Nee+Swadharmamemito+Kanukko**

* * *